## గడపడగపకు కార్యక్రమం నిలిపివేత

అమరావతి,ఫిబ్రవరి5 : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్టు రాష్ట్ర ప్రణాళికా విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్టు ప్రణాళికా విభాగం ముఖ్య కార్యదర్శి పీయుష్ కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. తొలుత పార్టీ తరఫున ఈ కార్యక్రమాన్ని చేపట్టిన వైకాపా.. అనంతరం దీన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేసింది. ఎన్నికలకు ఏడాది ముందు ఈ కార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల అనంతరం నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల విభాగం చర్యలు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

రి.నెం. 119/2015

ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా

ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ

ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు

ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంప్రదించవలసిన చిరునామా

అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్,B.A:L.L.B

ఆళ్లగడ్డ

9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 06-02-2025 సంపుటి : 06 సంచిక : 266 పేజీలు : 8 వెల : రూ 1-00


## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో "సహాద్రా ఎంఎల్ఏ అభ్యర్థి " సంజయ్ గోయాల్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన ఏపీ ఎన్డీఏ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా "సహ్యాద్ర అసెంబ్లీ"అభ్యర్థిగా సంజయ్ గోయల్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఆయనకు మద్దతుగా తెలుగువారు ఉన్న ప్రాంతాల్లో ఆత్మీయ సభ వేదికకు ముఖ్య అతిథిగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ కట్టర్ హాజరవ్వడం జరిగింది.ఏపీ నుండి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన బిజెపి, యువ నాయకులు చంద్రబాబు నాయుడు పాల్గొన్న సభకు హాజరవ్వడం జరిగింది.ఏపీ బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగు వాళ్ళ ఆత్మీయ సభా ఏర్పాట్లను ఢిల్లీ ఎలక్షన్ ఇన్ ఛార్జ్ శ్రీ చంద్ర శేఖర్ జీ , ఏపీ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ విష్ణు వర్ధన్ రెడ్డి అన్న, మాజీ ఎంఎల్ సి మాధవ్ అన్న, ఖీూా సంఘటన శాఖ రాయల్ శ్రీనివాస్ అన్న తో పాటు వారికి స్వాగతం పలకడం జరిగింది. ంజూ ఔఆం కూటమి తరపున ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి సంజయ్ గోయల్ గెలుపు కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబు గారు,జీజూ ఎన్డీఏ ఎంపీ లు రావడం జరిగింది. నంద్యాల జిల్లా ఎన్డీఏ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అక్క చంద్రబాబు నాయుడుకు సభా వేదిక పై కండువా కప్పి స్వాగతం పలకడం జరిగినది.ఏపీ ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరైన సభా వేదిక వద్ద బిజెపిలో నాకు అన్ని విధాల సలహాలు, సూచనలు ఇస్తూ ప్రోత్సహించిన నంద్యాల జిల్లా ఎన్డీఏ ఎంపీ, లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీమతి బై రెడ్డి శబరి అక్కను కలవడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బ "అభ్యర్థి సంజయ్ గోయల్ గారి సభ వేదిక వద్ద ఢిల్లీ మేనిఫెస్టో అంశాలను ఏపీ బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు సూచనలు మేరకు చంద్ర శేఖర్ జీ కి పొలిటికల్ స్పీచ్ రాయడం జరిగింది. అందుకు రమేష్ నాయుడు అన్న కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఏపీ బిజెపి యువ నాయకులుగా రాయల్ శ్రీనివాస్ అన్నతో పాటు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందని, బిజెపి ఖచ్చితంగా గెలుపు సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలుగు వాళ్ళ ఆత్మీయ సభ ఏర్పాట్లు ఘనంగా నిర్వహించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి అన్నకు, కార్యదర్శి రమేష్ నాయుడు, మాజీ ఎంఎల్ సి మాధవ్ అన్న కు బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## ఎపిలో ఎడ్యుకేషన్ మినిస్టర్స్ కాంక్లేవ్ కు అవకాశం కల్పించండి

### పిఎం శ్రీ పథకంలో మరో 1514 పాఠశాలలకు అవకాశం ఇవ్వండి

### పూర్వోదయ పథకం కింద రూ. 5,684 కోట్లు మంజూరు చేయండి

### కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు మంత్రి లోకేష్ విజ్ఞప్తి




న్యూఢిల్లీ:కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించబోయే అఖిల భారత విద్యా మంత్రుల సమ్మేళనం ను ఎపిలో ఏర్పాటుచేసే అవకాశం కల్పించాల్సిందిగా కోరారు. విద్యా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఎపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వండి. విద్యారంగంలో కీలక సంస్కరణలపై చర్చించడానికి ఈ కాన్క్లేవ్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. గత ప్రభుత్వ ఆర్థిక దుర్వినియోగం, కేటాయించిన వనరులను తక్కువగా ఉపయోగించడం వల్ల ఎపిలో విద్యావ్యవస్థ కుంటుపడింది. దీనివల్ల మౌలిక సదుపాయాల అభివృద్ధితో సహా కీలక రంగాల్లో పెద్దఎత్తున బకాయిలు ఉన్నాయి. కెజిబివిలు, నైపుణ్య విద్య, ఎఐ ఆధారిత అభ్యాసం, నాణ్యత పెంపుదలకు కేంద్రం నుంచి ఎపికి నిధుల కేటాయింపులు పెంచండి.ఎపిలో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రతి పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేసి భరోసా కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అధిక బడ్జెట్ కేటాయింపు అవసరం. 2025-26 బడ్జెట్ లో ఎపికి అత్యధికంగా నిధులు కేటాయించాలని కోరారు.రాష్ట్రంలో పిఎం శ్రీ పథకం కింద ఏర్పాటైన పాఠశాలలు అద్భుతమైన పురోగతిని కలిగి ఉన్నాయి. ఈ కారణంగా తల్లిదండ్రులు, కమ్యూనిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు. వివిధ ప్రాంతాల నుంచి డిమాండ్ పెరుగుతోంది. పిఎం శ్రీ ఫేజ్ -1,2 లలో కలిపి ఎపిలో ప్రతిపాదించిన 2,369 పాఠశాలలకు గాను 855కు మాత్రమే మంజూరయ్యాయి. గతంలో సిఫార్సు చేసిన మిగిలిన 1,514 పాఠశాలలను ఫేజ్ ? 3 పిఎం శ్రీలో మంజూరు చేయండి.ఎపిలో ఉన్నత విద్య అభివృద్ధికి పూర్వోదయ పథకం కింద పెద్దఎత్తున సాయం అందించండి. యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.3,229 కోట్లు, రాష్ట్రంలో 37 ప్రభుత్వ కళాశాల భవనాల నిర్మాణానికి రూ.555 కోట్లు, ఇప్పటికే పనిచేస్తున్న డిగ్రీ కళాశాలల్లో క్లాస్ రూమ్స్, ల్యాబరేటరీలు, లైబ్రరీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి రూ.330 కోట్లు మంజూరు చేయండి. కర్నూలు అబ్దుల్ కలాం ఉర్దూ యూనివర్సిటీ, ఒంగోలు ఆంధ్రకేసరి యూనివర్సిటీల్లో భవన నిర్మాణాలకు చెరో రూ.50కోట్లు, రాష్ట్రంలో 10 మహిళా కళాశాలల ఏర్పాటుకు రూ.150 కోట్లు, రెండు మోడల్ డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు రూ.30కోట్లు, రూ. 250 కోట్లతో ఎఐ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు నిధులు కేటాయించండి. 4 మేజర్ యూనివర్సిటీల్లో ఇంక్యుబేషన్ హబ్ లను ఏర్పాటు చేసేందుకు రూ.20కోట్ల చొప్పున 80కోట్లు, హయ్యర్ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ కు రూ.50కోట్లు, ఎంపిక చేసిన యూనివర్సిటీల్లో ఇంటర్నేషనల్ స్టూడెంట్ హాస్టల్స్ నిర్మాణానికి రూ.80కోట్లు, యూనివర్సిటీ హాస్టళ్లలో సౌకర్యాల మెరుగుదలకు రూ.180కోట్లు మంజూరు చేయండి. రీసెర్చ్, ఇన్నొవేషన్, అకడమిక్ ఎక్సలెన్స్ హబ్ గా ఎపిని తీర్చిదిద్దేందుకు పూర్వోదయ పథకం కింద మొత్తంగా రూ.5,684 కోట్లు మంజూరు చేయాల్సిందిగా మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు.

## మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే

మహాకుంభ్ నగర్ : ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించారు. 'మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే' అని భావిస్తున్నానని ఆయన తెలిపారు. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమైనట్లు' ఆయన చెప్పారు. ప్రధాని మోడీ పుణ్య స్నానం ఆచరిస్తున్నప్పుడు చేతిలో రుద్రాక్షమాల పట్టుకున్నారు. ముదురు కాషాయ రంగు జెర్సీ ధరించిన మోడీ మంత్రోచ్చాటన చేస్తూ సూర్యునికి, గంగకు ప్రార్థనలు చేశారు. 'ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనడం దైవానుగ్రహమే. త్రివేణి సంగమం వద్ద కోట్లాది మందిఇతర భక్తుల వలె పుణ్య స్నానం ఆచరించాను. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమయ్యాను' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. 'గంగా మాత శాంతి, విజ్ఞత, మంచి ఆరోగ్యం, సమరస భావంతో అందరినీ ఆశీర్వదించుగాక' అని మోడీ అన్నారు.




ప్రధాని మోడీ త్రివేణి సంగమం వద్దకు అరైల్ ఘాట్ నుంచి ఒక పడవలో చేరుకున్నారు. ఆయన వెంట ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. మోడీ ఆ ప్రదేశానికి చేరుకునేటప్పుడు నదికి రెండు వైపుల బారులు తీరిన జనసమూహం చేతులు ఊపుతుండగా ఆయన ప్రత్యభివాదం చేశారు. పవిత్ర స్నానం ఆచరించిన తరువాత ప్రధాని మోడీ నదిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక వేదికపైకి ఎక్కి హారతి సహా పూజాదికాలు నిర్వహించారు. ఆయన పవిత్ర నదులకు పాలు, పూలు సమర్పించారు. ఆయన త్రివేణి సంగమం వద్ద ఒక చీర కూడా సమర్పించారు. ఒక అర్చకుని మార్గదర్శకంలో ప్రధాని మోడీ ఆ ప్రక్రియలు నిర్వర్తించారు. కాగా, ప్రధాని పర్యటన కోసం భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు, ఉత్తర ప్రదేశ్ మిల్కీపూర్‌లో ఉప ఎన్నిక జరుగుతున్న రోజు ఆయన పర్యటన చోటు చేసుకున్నది.

## బంగారం ధరలు పరుగు

### రోజువారీగా వరుసగా పెరుగుదల

### ధర 86,240 రూపాయలకు చేరిక




న్యూఢిల్లీ,ఫిబ్రవరి5 : బంగారం ధరలు ఆల్ టైం రికార్డు ధరకు చేరుకున్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై బుధవారం 1040 రూపాయలు పెరిగింది. దీంతో.. రికార్డ్ స్థాయిలో బంగారం ధర 86,240 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా950 రూపాయలు పెరిగి 78,100 నుంచి 79,050 రూపాయలకు ఎగబాకింది. బంగారం ధరలు పెరుగుతున్న తీరు చూస్తుంటే ఫిబ్రవరి నెలాఖరు నాటికే తులం బంగారం ధర 90 వేల మార్క్?ను దాటిపోవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత పదిరోజుల్లో బంగారం ధర జనవరి 27, జనవరి 28, ఫిబ్రవరి 3న మాత్రమే తగ్గింది. మిగిలిన ఏడు రోజుల్లో ఫిబ్రవరి 2న బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వరుసగా కాకపోయినా బంగారం ధరలు ఆరు రోజులు అమాంతం పెరిగి ప్రస్తుతం పసిడిని అత్యంత ప్రియమైందిగా మార్చేశాయి.జనవరి 27న హైదరాబాద్ మార్కెట్?లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 82,250 రూపాయలు. ఫిబ్రవరి 5న 86,240 రూపాయలు. పది రోజుల్లో 3990 రూపాయలు పెరిగింది. ఈ లెక్కన ఫిబ్రవరి ముగిసే లోపు బంగారం ధర 90 వేల మార్క్‌ను చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు. 22 క్యారెట్ల బంగారం ధర కూడా ఇదే దారిలో వెళుతుండటం గమనార్హం. జనవరి 27న 22 క్యారెట్ల బంగారం ధర 75,400 రూపాయలు ఉండగా ఫిబ్రవరి 5న 79,050 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా పది రోజుల్లో 3650 రూపాయలు పెరిగింది. వెండి కూడా బంగారం పెరుతున్న తీరులో పెరుగుతుంది. ఫిబ్రవరి 4న కిలో వెండి ధర లక్షా 6వేలు ఉండగా, ఫిబ్రవరి 5న 1000 రూపాయలు పెరిగి లక్షా 7వేలు పలికింది.

## ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించండి

### లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

### అఖిలపక్ష కార్మిక సంఘాలు.

విశాఖపట్నం,కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని దీన్ని యావత్ ప్రజానీకం, కార్మికవర్గం వ్యతిరేకించాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. కార్మికులకు నష్టం చేసేటటువంటి నాలుగు లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు విశాఖ నగరంలో జీవిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష కేంద్ర కార్మిక సంఘాలైన సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఎఫ్టియుఐ, ఏపీఎఫ్టియు తదితర సంఘాల నాయకులు ఆర్కెఎస్వి కుమార్, జిఎస్జె అచ్యుతరావు,బి.నాగభూషణం, ఎన్.కనకారావు, దేవా లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెట్టిందన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ పేరుతో ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు ధారాధత్తం చేస్తుందన్నారు. మొన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ఈ బడ్జెట్లో కార్మికులకు రైతులకు వ్యవసాయ కార్మికులకు దళితులు గిరిజనులు మైనార్టీలకు సంబంధించిన ఏ విధమైన నిధులు కేటాయించలేదన్నారు. విద్యా, వైద్య రంగాలను పూర్తిగా విస్మరించారన్నారు. ఈ బడ్జెట్ ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు.మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్కోడ్స్గా మార్చి కార్మికులను యజమాన్యాలకు బానిసలుగా చేస్తుందన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు సమ్మె చేసే హక్కును సంఘం పెట్టుకొని హక్కును యాజమానితో బేరసార లాడే హక్కును కోల్పోతారన్నారు. ఈ లేబర్కోడ్స్ వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారు. కావున తక్షణమే నాలుగు లేబర్ కోర్సును విరమించ ుకోవాలని డిమాండ్ చేసారు.

## ఆగాఖన్ మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం

హైదరాబాద్,ఫిబ్రవరి5:ప్రపంచ ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు, పద్మ విభూషణ్ గ్రహీత ఆగాఖాన్ (88) కన్నుమూశారు. ఆగాఖాన్ మృతి చెందిన విషయాన్ని ఆగాఖాన్ ఫౌండేషన్ ప్రకటించింది. పోర్చుగల్‌లోని లిస్బన్‌లో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆగాఖాన్ ఫౌండేషన్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. కాగా ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు ఆగాఖాన్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఇస్మాయిలీ ముస్లింల వారసుడిగా ఆధ్యాత్మిక గురువుగా నియమితులైన కరీం అల్-హుస్సేనీ ఆగాఖాన్ మరణం మానవాళికి తీరని లోటని అన్నారు. గొప్ప సామాజిక వేత్త, మానవతావాదిగా ఆయన ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును అందుకున్నారని తెలిపారు. ఆగాఖాన్ నెట్ వర్క్ ద్వారా వివిధ దేశాల్లో ఆస్పత్రులు, విద్యా, సాంస్కృతిక సంస్థలను నెలకొల్పి మానవాళికి తన సేవలను అందించారని గుర్తు చేశారు.

## రాహుల్‌గాంధీ కాదు.. ఎన్నికల గాంధీ: కెటిఆర్ ఫైర్

హైదరాబాద్, కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి మాజీ మంత్రి కెటిఆర్ ఫైరయ్యారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ వంద శాతం అబద్ధమని మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం కెటిఆర్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. కాంగ్రెస్.. హామీలు, ప్రకటనలన్నీ రాజకీయ నాటకాలేనని రుజువైందన్నారు."బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్‌కు స్పష్టత లేదు. నిన్న సమర్పించిన డేటాపై ప్రభుత్వానికి అవగాహన లేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం లేదని తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా యూటర్న్ తీసుకుంది. యూటర్న్ తీసుకుని కేంద్రంపై నెపం పెడుతున్నారు. రాహుల్‌గాంధీ తనపేరును ఎన్నికల గాంధీగా మార్చుకోవాలి" అని కెటిఆర్ దుయ్యబట్టారు. కాగా, నిన్న జరిగిన



# సంపాదకీయం

గురువారం 06-02-2025

## సుప్రీం తీర్పుపైనే బిఆర్ఎస్ ఆశలు !

పార్టీలు మారడం తప్పే...ఒకపార్టీ నుంచి గెలిచిన వారు మరో పార్టీలోకి మారడం అన్నది సర్వసాధారణం అయ్యింది. రాజ్యాంగం ప్రకారం కఠిన నిబంధనలు లేకపోవడంతో జంపింగ్ జిలానీలు ఉండనే ఉంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే దుంకేస్తున్నారు. ఇంతకాలంగా ఇది నడుస్తూనే ఉంది. తాజాగా తెలంగాణలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో లొల్లి మొదలయ్యింది. దీనిపై బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంది. చివరకు సుప్రీంలో కేసు వేసింది. ఇంతకాలం ఎందుకు చర్య తీసుకో లేదని తాజాగా సుప్రీం ప్రశ్నించడంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఆ పదిమందికి నోటీసులు ఇచ్చారు. లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే గతంలో ఎమ్మెల్యేను గంపగుత్తగా పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్, టిడిపి, సిపిఐలను దెబ్బకొట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. తెలంగాణ పునరేకీకరణ పేరుతో నిస్సిగ్గుగా ఎమ్మెల్యేలను గోడదాటించారు. ఆనాడు వారి చేసివుండకపోయి వుంటే..ఇవాళ బిఆర్ఎస్ వాదనకు బలం ఉండేది. నిజాయితీ ఉండేది. కానీ తొమ్మిదన్నరేళ్ల పాలనలో చేయని అరాచకం లేదు. తెలంగాణ రావడం ఆ కుటుంబం కోసమే అన్నట్లుగా పాలన సాగించారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసి, అభివృద్ధి ముసుగేశారు. దాదాపు 7 లక్షల కోట్లు అప్పులుచేసిన పెద్దాయన ఇప్పుడు అసెంబ్లీ మొహం చూడడం లేదు. ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. కేవలం ఆయన కొడుకు, కూతురు, అల్లుడు మాత్రమే రాజకీయాలు నడుపుతున్నారు. అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం అలవాటు చేసుకున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండండి అంటూ కెటిఆర్ పార్టీ శ్రేణులకు లీకులు ఇస్తున్నారు. తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, తరవాత పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా చతికిల పడ్డది. విజయం సాధించక పోవడంతో పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పదిమంది పోయారనని సరిపెట్టుకోవడానికి కూడా లేదు. గతంలో టిఆర్ఎస్ ఆడిన విధంగానే కాంగ్రెస్ కూడగా పాచికలు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. అక్కడ జగన్ ఎన్ని విధాలుగా వేధించినా నేతలు, కార్యకర్తలు టిడిపిని వీడలేదు. కానీ బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. ఒక కటుఉంబం చేతిలో పార్టీ ఉ ండిపోయింది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగు తున్న విచారణ, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉ క్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటిఆర్ నిత్యం ఏదో ఒక విధంగా అబద్దాల ప్రచారం అందుకున్నారు. తమ పదేళ్లలో చేయలేని పనులను ఇప్పుడు ప్రస్తావిస్తున్నారు. తమ దోపిడీ రాజ్యాన్ని ప్రజలు మరచి పోయేందుకు డ్రామాలు ఆడుతున్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంలో కేసు వేసి పోరాడుతున్నారు. పార్టీ మారడం నైతికంగా తప్పే. సుప్రీం దీనిని గుర్తించి తీర్పును ఇస్తే వచ్చే తరాలకు ఇది..ఓ గుణపాఠం కానుంది. ఇదంతా రానున్న వారం రోజుల్లో తేలుతుందా అన్నది చూడాలి. ఇకపోతే అసెంబ్లీ సమావేశాలకు ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ హాజరు కావడం లేదు. ఇలా హాజరుకాని వారిని ఎమ్మెల్యేలగా ఎందుకు పరిగణించాలో కూడా చట్టంలో చెప్పలేదు. అందువల్ల దీనిపైనా చర్చ చేయాల్సి ఉంది. అసెంబ్లీకి ఎందుకురారో చెప్పడం లేదు. కెసిఆర్, జగన్ అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా ప్రజల్లో ఉండేందుకు వచ్చిన అవకాశాన్ని వదులుకున్నారు. త్వరలోనే పెద్ద బహిరంగ సభ పెట్టి కాంగ్రెస్‌ను కడిగి పారేస్తానని అంటున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థాయిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని కాంగ్రెస్ జోస్యం చెబుతోంది. బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉ ంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. అయితే స్థానిక ఎన్నికల్లో బలాబలాలు ఎలా ఉంటాయన్నది చూడాలి. అలాగే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు ఎలా ఉంటుందో చూడాలి.

# ఉచిత ఇసుక పక్కదారి పట్టిస్తున్న అక్రమార్కులు

**నిజమైన లబ్దిదారులకు ఉచిత ఇసుక అందే వరకు పోరాటం చేస్తాం**

**మన సంపద సరిహద్దులు దాటి పొరుగు రాష్ట్రాలకు తరలి పోకూడదన్నదే ప్రధాన ఉద్దేశ్యం**

**చెక్ పోస్టులు, ఇసుక రీచ్ ల పరిశీలనలో - సిపిఐ**

జగ్గయ్యపేట ఫిబ్రవరి 5, (న్యూస్ పల్స్) జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో పలు ఇసుక రీచ్ లు మరియు సరిహద్దు చెక్ పోస్ట్ లను యన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ నాయకత్వాన సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో గల ప్రభుత్వ అనుమతులు లేని ఇసుక రీచ్ లను పరిశీలించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా లింగాల,కన్నెవీడు,ఇందుగపల్లి,మల్కాపురం,గండ్రాయి గ్రామాల మీదుగా ఇందుగపల్లి ఇసుక రీచ్ ని వారు మరియు గండ్రాయి,నేషనల్ హైవే 65 పై వద్ద గల సరిహద్దు చెక్ పోస్ట్ లను పరిశీలించడం జరిగింది. జగ్గయ్యపేట పట్టణంలో గల సిపిఐ పార్టీ పిల్లలమర్రి భవన్ లో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక పథకాని ప్రవేశ పెట్టారు. దీనిలో యన్.టి.ఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతులు లేని ఇసుక రీచ్ ల నుండి ఉచిత ఇసుకను కొందరు నాయకులు వారి అనుచరులు కలిసి సరిహద్దు రాష్ట్రానికి అక్రమంగా ఉచిత ఇసుకను తరలిస్తున్నారని, జగ్గయ్యపేట పోలీస్ సర్కిల్ పరిధిలో ఇప్పటికే 55 కేసులు నమోదు చేయడం జరిగిందని పోలీసు వారు పెరుకొనటమే మా పోరాటానికి నిదర్శనం అని అన్నారు. ఆ సందర్భంలో సరిహద్దు ప్రాంతంలో ఉన్న గండ్రాయి చెక్ పోస్ట్ ల వద్ద భూభారి గేట్లు నిరుపయోగంగా ఉన్నాయని, ఉన్న ఒక్క సిసి కెమెరా పనిచేయకపోతే అక్రమ రవాణా సుసాధ్యం అవుతుందని, దీని పైన పోలీసు శాఖ దృష్టి పెట్టాలని అన్నారు. నేషనల్ హైవే 65 పై చెక్ పోస్ట్ వద్ద గల నిఘా నేత్రలు వాహనాలను చూడాలే తప్ప,భూమి వైపు చూడటం సరికాదన్ని ,మరింతగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఉచిత అక్రమ రవాణా నివారించడానికి అవసరమైతే అఖిల పక్షం ఏర్పాటు చేసి, అక్రమార్కుల భరతం పట్టాలని అన్నారు. కమ్యూనిస్టులు ప్రజల కోసం పనిచేసే వారేని,ప్రజల సహకారంతో ప్రజా ఉద్యమాలు చేపడుతామని అన్నారు. జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాలలో సహజ వనరులను ఎవ్వరు దోపిడి చేసిన సిపిఐ సహించదని, ప్రస్తుతం సిపిఐ పోరాటం వల్ల అక్రమ రవాణా ఆగిందని,భవిష్యత్తు లో ఇసుక అక్రమ రవాణాని ఎవ్వరు చేస్తున్న సిపిఐ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్లు ఇసుక అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మరియు జిల్లా సిపిఐ నాయకులు బుట్టి రాయప్ప, జిల్లా భవన నిర్మాణ కార్యదర్శి సోనా రాజు, జిల్లా ఏవైయఫ్ అధ్యక్ష, కార్యదర్శి కరిసే మధు,లంకా గోవింద రాజులు,సామాజిక కార్యకర్త పల్లేటి కౌమిది,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గోడెల జనార్ధన్,జగ్గయ్యపేట నియోజకవర్గ,పట్టణ సిపిఐ నాయకులు షేక్ అసదుల్లా,బోగ్యం నాగులు,మెటికల శ్రీనివాసరావు,వై భాను, వత్సవాయి మండలం కార్యదర్శి షేక్ జాని తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్థితిగతిని మార్చే బడ్జెట్... వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ అడుగులు..

**బడ్జెట్ కేటాయింపు పట్ల గంగాధర మండల బీజేపీ నాయకుల హర్షం**

చొప్పదండి ఫిబ్రవరి 5, (న్యూస్ పల్స్) బీజేపీ పార్టీ గంగాధర మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకనీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లో రక్షణ ,విద్య ,వైద్యం వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యమని అన్నారు. 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు కోట్లాదిమందికి గొప్ప శుభవార్త అని తెలిపారు. 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులనుప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని , అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పేరుక శ్రావణ్ జిల్లా కోశాధికారి వైద రామాంజం మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం , స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగానిధులుకేటాయించారన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ నుంచిమినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం, క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చౌకగా లభించే విధంగా బడ్జెట్లోకేటాయింపులు జరపడం శుభపరిణామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పుధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం, పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్ట కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి బడ్జెట్లో భారీ కేటాయింపులు జరిగాయన్నారు. 50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని,బడ్జెట్ కేటాయింపులన్నీ అన్ని వర్గాలకు, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు ,కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్ సోనియా, రాహుల్,కమ్యూనిస్టులు,మావోయిస్టులు ,అర్బన్ నక్సల్స్, నేరగాళ్లు, మాఫియా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ బడ్జెట్ భయపెట్టిందన్నారు. 12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే , ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షులు కోల అశోక్,సదాల భాస్కర్, బొమ్మ కంటి రాజిరెడ్డి, గాలిపెల్లి శ్రీనివాస్,సుద్దాల రవీందర్ రెడ్డి,సర్వ శీను,తాళ్ల రాజశేఖర్ రాజేంద్రప్రసాద్,హర్ష రాజు,వొడ్నాల రాజు,ప్రణయ్,ప్రభాకర్ రెడ్డి,మహేష్ భార్గవ్,కట్ల వెంకటేష్,కుమార్ కొమురయ్య,అనిల్ శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళ ప్రాంగణం విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు....

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు విద్యార్థినులు కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ ను కలిసిన మహిళా ప్రాంగణం విద్యార్థినులు**

ఖమ్మం,ఎం.పి.హెచ్.డబ్ల్యూ. ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన మహిళా ప్రాంగణ విద్యార్థినులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షా ఫలితాల విడుదల నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన ఖమ్మం మహిళా ప్రాంగణ విద్యార్థినులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో ఫస్ట్ ఇయర్ మొదటి పది ర్యాంకులలో 1,6,8,10 స్టేట్ ర్యాంకులు, రెండవ సంవత్సరం సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 2 నుంచి 12 ర్యాంకులను, అలాగే జిల్లా స్థాయిలో మొదటి పది ర్యాంకులను మొదటి, రెండవ సంవత్సరం ఖమ్మం మహిళా ప్రాంగణం విద్యార్థినులకు వచ్చాయని మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థినులు జీవితంలో మరింత ఉ న్నత స్థానానికి ఎదగడం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. మనం చదివిన కోర్సుల ద్వారా ఏ పోటీ పరీక్షలకు హాజరు కావచ్చు, ఏ రంగాలలో ఎదగవచ్చు విద్యార్థినులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ఇతర ఉద్యోగ అవకాశాలను సైతం విద్యార్థినులు పరిశీలించి వాటిని చేపట్టేందుకు ముందుకు రావాలని అన్నారు. మన చదువుకు ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి తెలుసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. లభించిన ఉద్యోగాన్ని చేస్తూనే సాయంత్రం కొంత సమయం అదనపు కోర్సులు చదివి జీవితంలో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు సాయంత్రం కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, ఆ దిశగా విద్యార్థినులకు అవసరమైన సదుపాయాలను సిబ్బంది కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మొదటి, 6వ, 8వ, 10వ ర్యాంకు విద్యార్థినిలు జె.పావని, ఎం.శ్రావణి, డి.సంధ్యావిక, బి.కల్పన లను, అలాగే రెండవ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు నుండి 10వ ర్యాంకు పొందిన విద్యార్థినులు మనీలా, ప్రమీల రాణి, బి.రచన, పి.శాంతి ప్రియ, బి.శిరీష, బి.ఇందు, జె. ఎస్తేరు, డి.సాయి కుమారి, ఆర్. శైలజ లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, నాగసరస్వతి, స్పందన, హిమబిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, దుర్గా రావు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులు బిజ్జెం. వెంకటరామిరెడ్డి**

**ప్రధాన కార్యదర్శి జి. ప్రవీణ్ కుమార్**

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 5, (న్యూస్ పల్స్)బూర్గంపాడు మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపాడు లోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో జరిగిన సమా వేశానికి సీనియర్ పాత్రికేయులు తోకల మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా బిజ్జెం. వెంకటరామిరెడ్డి( సాక్షి), ప్రధాన కార్యదర్శిగా జి.ప్రవీణ్ కుమార్ ( వెలుగు), కోశాధికారి గా గోడపర్తి .రాంబాబు (వార్త ) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులు గా తోకల. మోహన్ రావు, గౌరవ సలహాదారు లుగా కొండారెడ్డి, అజ్మీర వెంకన్న, ఉపాధ్యక్షు లుగా మారుడి. చంద్రశేఖర్ రెడ్డి, మందపాటి. వెంకటరెడ్డి, రాము, సహాయ కార్యదర్శులుగా గొట్టేముక్కల. అన్వేష్ రాజ్, పల్లంటి రమేష్, ఎన్నుకున్నారు. అదేవిధంగా ఆర్గ నైజింగ్ సెక్రట రీ బర్ల జోష్, ప్రచార కార్యదర్శి తేజవత్. గాంధీ, కమిటీ సభ్యులుగా జక్కిరెడ్డి. మల్లారెడ్డి, పోలిన రామకృష్ణ, చారి, దుద్దుకూరి మురళీకృష్ణ, కం దుకూరి శ్రీనివాస చారి, మహేష్ లను ఎన్నుకు న్నారు.

జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తాం:

జర్నలిస్టుల సంక్షేమ కోసం కృషి చేస్తామని నూతన అధ్యక్ష, కార్యదర్శులు బిజ్జెం వెంకటరామి రెడ్డి, జి.ప్రవీణ్ కుమార్ లు అన్నారు. జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాల సాధన, ఇన్సూరెన్స్ ఏర్పాటు కృషి చేస్తామని వారు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఆధ్వ ర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టను న్నట్లు వారు పేర్కొన్నారు.

# వర్గీకరణ బిల్లు అమోదం సంతోషకరం

**ఎమ్మెల్యే శంకర్**

షాద్ నగర్,రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ అసెంబ్లీ లో ముఖ్యమంత్రి చొరవతో ఎస్సి వర్గీకరణపై పెట్టిన బిల్లు అందరి ఆమోదం పొందడం సంతోషమన్నారు. అణగారిన కులాలు రాజకియంగా, సమాజికంగా ఎదగాలనే అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచరన్నారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గౌరవిస్తుందన్నారు. అన్ని వర్గాల ఎదుగుదలనే సమాజానికి శ్రేయస్కారమన్నారు. తెలంగాణ లో మూప్పై ఏళ్లుగా ఎస్సి లు ఎదురు చూస్తున్న శుభదినం ఈ రోజు కాంగ్రెస్ ద్వారా వచ్చిందన్నారు. ఎస్సి ల కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పును స్వాగతిస్తూ ఎస్సి వర్గీకరణపై సభలో బిల్లు పెట్టామన్నారు. దేశంలో కాంగ్రెస్ పక్షాన ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఎస్సిలు వర్గీకరణ ను ఉపయోగించుకుని అన్ని రకాలుగా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. క్యాంపు కార్యాలయం లో ఎస్సిలతో పాటు డప్పుల దరువులో ఎమ్మెల్యే స్వయంగా డప్పు వాయించి సంబరాలు చేసుకున్నారు.

# పట్టా భూమి గోడను కూల్చివేత

**హైడ్రాపై మండిపడుతున్న బాధితులు**

రంగారెడ్డి హైదరాబాద్ శివారు శంషాబాద్ లో హైడ్రాధికారులు బుధవారం ఉదయం చేపట్టిన ఓ ప్రహరీ కూల్చివేత పై బాధితులు భగ్గుమంటున్నారు. తమ పట్టా భూమిలో నిర్మించుకున్న ప్రహరీ గోడను అధికారులు ఏ విధంగా కూల్చివేస్తారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు పక్కన సర్వే నెంబర్ 601, 602 లోని తమ పట్టా భూమిలో ప్రహరీ గోడ నిర్మించుకుంటే హైడ్రా అధికారులు తమకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా తెల్లవారుజామున కూల్చి వేశారని బాధితులు సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి ఆరోపించారు. ఈ విషయంపై న్యాయ పోరాటం చేస్తామని చెబుతున్నారు.

# డ్యాన్స్ చేస్తూ ఇంటర్ విద్యార్ధిని గుండెపోటుతో మృతి

మహబూబాబాద్, సీరోలు మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యాక్రమంలో విషాదం నెలకొంది. స్కూల్లో మంగళవారం రాత్రి పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ క్రమంలో మరిపెడ మండలం తానం చర్ల శివారు సపావట్ తండాకు చెందిన సపావట్ రోజా (16)ఇంటర్ .. వేదికపై డ్యాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు రోజాను ఆసుపత్రికి తరలించారు. ఆమె అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు ఒక్క సరిగా శోక సంద్రం లో మునిగిపోయారు

# బడ్జెట్ కోసం కసరత్తు...

విజయవాడ, ఫిబ్రవరి 5, ఏపీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధపడింది. అయితే సమావేశాలపై ఒక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.. బడ్జెట్ ఎప్పుడు ప్రవేశ పెడతారో నిర్ణయం తీసుకోనుంది. ఈనెల 6న జరిగే మంత్రివర్గ సమావేశంలో బడ్జెట్ ఎప్పుడు ప్రవేశ పెట్టాలా అన్నదానిపై డిసైడ్ కానుంది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి. అందుకు అనుగుణంగానే బడ్జెట్ రూపొందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈనెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. కానీ బడ్జెట్ మాత్రం ఎప్పుడు ప్రవేశ పెట్టాలా అన్న దానిపై ఈనెల 6న జరిగే క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకుంటారు. ఇప్పటికే ప్రభుత్వం వివిధ శాఖల నుంచి ప్రతిపాదనలు తీసుకుంటోంది.ప్రధానంగా సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయి కసరత్తు చేస్తోంది. వీటికి సంబంధించి బడ్జెట్లో కేటాయింపులు చేయనుంది. అయితే ఈ సంక్షేమ పథకాలకు సంబంధించి వివిధ శాఖల నుంచి కీలక ప్రతిపాదనలు కూడా వచ్చాయి. వాటిపై క్యాబినెట్లో చర్చించనున్నారు. అదే సమయంలో కీలక బిల్లులను సైతం సిద్ధం చేస్తున్నారు. ఈసారి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మూడు వారాలకు పైగా నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో నాలుగైదు రోజులపాటు మాత్రమే బడ్జెట్ సమావేశాలు కొనసాగాయి. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఇలానే కొనసాగింది. అప్పట్లో విపక్షాలుగా ఉన్న తెలుగుదేశం, జనసేన దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసేవి. ఎక్కువ రోజులు అసెంబ్లీ సెషన్స్ నిర్వహించాలని కోరేవి. అందుకే ఇప్పుడు అధికారంలోకి రావడంతో వీలైనంతవరకు ఎక్కువ రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోందిఈసారి బడ్జెట్ పై భారీ అంచనాలు ఉన్నాయి. వార్షిక బడ్జెట్ కావడంతో పూర్తిస్థాయి కేటాయింపులు ఉంటాయని భావిస్తున్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలకు భారీగా కేటాయింపులు పెంచే ఛాన్స్ కనిపిస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతోంది. సూపర్ సిక్స్ పథకాల్లో పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్ తప్ప ఇంకా ఏమీ అమలు చేయలేదు. అన్నదాత సుఖీభవ అమలుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఉగాది నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభం కానుంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి తల్లికి వందనం ప్రారంభించేందుకు కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బడ్జెట్లో కేటాయింపులు చేయడం ద్వారా ఈ పథకాలపై ఒక స్పష్టత ఇవ్వనుంది కూటమి ప్రభుత్వం. బడ్జెట్ కేటాయింపులు బట్టి సంక్షేమ పథకాల అమలుపై ఒక స్పష్టత రానుందిబడ్జెట్ రూపొందించే పనిలో బిజీగా ఉన్నారు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్. అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు కోరారు. అదే సమయంలో పెండింగ్ బిల్లులు, ఇతరత్రా కేటాయింపులపై కూడా కసరత్తు చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ కావడంతో.. భారీ అంచనాలు ఉన్నాయి. అందుకే వాటిని అందుకునేందుకు వీలుగా.. బడ్జెట్ రూపకల్పన చేస్తున్నట్లు తెలుస్తోంది.

# భవన నిర్మాణాలపై కొత్త మార్గదర్శకాలు

విజయవాడ, ఫిబ్రవరి 5, భవన నిర్మాణ అనుమతులపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ కింద భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేలా మార్గదర్శకాలు ఇచ్చింది. ఒక్క సీఆర్డీఏ మినహా రాష్ట్రంలోని అన్ని చోట్లా భవన నిర్మాణ అనుమతుల జారీ అధికారాన్ని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల నుంచి పట్టణ స్థానిక సంస్థలకు బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.300 చ.మీటర్ల లోపు నిర్మాణాలకు స్వయంగా యజమానులే ప్లాన్ ను ధ్రువీకరించి దరఖాస్తు చేసేలా చట్టంలో సవరణలు చేశారు. ఇంజినీర్లు, ఆర్కిటెక్టులు, టౌన్ప్లానర్లు సైతం దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించింది. దీంతో పాటు లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్లు కూడా ఇంటి ప్లాన్ను ధ్రువీకరించి అప్లోడ్ చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే కేవలం నివాస భవనాలకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు పోర్టల్లో ప్లాన్ అప్లోడ్ నిబంధనలను సులభతరం చేసింది.రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించేందుకు భవన నిర్మాణ అనుమతులను మరింత సరళతరం చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో భాగంగా భవన నిర్మాణ అనుమతులకు సెల్ఫ్ సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది. అయితే ఆన్లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా భవన యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ సీఎస్ సురేశ్ కుమార్ మార్గదర్శకాలు జారీ చేశారు

# పడకేసిన పర్యాటకం

కాకినాడ, ఫిబ్రవరి 5, కాకినాడ బీచ్ ఒకప్పుడు డచ్ వారి వర్తక స్థావరం. ఇక్కడ పురాతనమైన లైట్ హౌస్, చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయి. ఇక్కడి బీచ్ విశాలమైన ఇసుక తిన్నెలు, స్వచ్ఛమైన నీరు, ఆహ్లాదకరమైన సూర్యాస్తమయాలకు ప్రసిద్ధి చెందింది. కానీ.. కనీస సౌకర్యాల లేమితో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు.కాకినాడ తీరం అందాలను ఆస్వాదించడానికి చాలామంది పర్యాటకులు వస్తుంటారు. కేవలం ఏపీ నుంచే కాదు.. తెలంగాణ నుంచి కూడా ఎక్కువ మంది వస్తారు. ముఖ్యంగా అక్టోబర్ నుంచి మార్చి వరకు టూరిస్టుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అయితే.. రద్దీకి తగ్గట్టు సౌకర్యాలు లేకపోవడంతో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు.కాకినాడ తీరంలోని ఎన్టీఆర్ బీచ్ వద్ద పర్యాటకం పడకేసింది. ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు. గతంలో ఏర్పాటైన బీచ్ పార్క్లో మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. సందర్శకులకు ఆహ్లాదం, వినోదం పంచేందుకు ఏర్పాటు చేసిన పార్కులో లేజర్ షోలు అటకెక్కాయి. ఏళ్ల తరబడి సరైన నిర్వహణ లేకపోవడంతో.. ఈ దుస్థితి దాపురించింది.బీచ్కు వచ్చేవారు బస చేయడం కోసం సమీపంలోనే హరిత రిసార్ట్స్ నిర్మించారు. కానీ వాటి పనులు పూర్తి కాకపోవడంతో.. పర్యాటకులు బస చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇటు యుద్ధ విమానాల ప్రదర్శనశాల పనులు పూర్తైనా.. ప్రారంభించలేదు. సముద్ర స్నానాలు ఆచరించేవారికి కనీస వసతులు లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.బీచ్కు వచ్చే పర్యాటకులు సముద్రంలో స్నానం చేస్తారు. ఆ తర్వాత వారు కనీసం బట్టలు మార్చుకునే సౌకర్యం కూడా లేదు. దీంతో తడిబట్టలతో ఇళ్లకు వెళ్తున్నారు. లోకల్ వారైతే ఎలాగోలా వెళ్తారు. కానీ.. దూర ప్రాంతాల నుంచి వచ్చినవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో వలంటీర్లు

గుంటూరు, ఫిబ్రవరి 5, ఏపీలో పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఇంట్రెస్టింగ్గా మారాయి. రెండు స్థానాలకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోల్స్ జరగబోతున్నాయి. ఈ నెల 27న జరిగే ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. అయితే గత ఎన్నికల్లో రికార్డు మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు..ఈ రెండు స్థానాలపై గురిపెట్టాయి.ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి వారి గెలుపు బాధ్యతను ఆయా జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు అప్పగించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, నేతల వలసలతో డీలా పడిపోయిన వైసీపీ ఈ ఎన్నికల్లో పోటీ చేయకూడదని డిసైడ్ అయింది. దీంతో వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఉంటుందని భావించిన కూటమికి..వాలంటీర్ల రూపంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. కూటమి పార్టీల అభ్యర్థులపై పోటీకి వాలంటీర్లు సై అంటుండటం ఆసక్తి రేపుతోంది.కృష్ణ–గుంటూరు, గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక వేడెక్కుతోంది. ప్రతిపక్షం వైసీపీ పోటీకి దూరంగా ఉండిపోవడంతో గెలుపు నల్లేరు మీద నడకే అని భావించాయి కూటమి పార్టీలు. అనూహ్యంగా పోటీకి సై అంటూ వాలంటీర్లు దూసుకు వచ్చారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమకిచ్చిన మాటను తప్పారంటూ కూటమి అభ్యర్థులను దెబ్బతీయాలని భావిస్తున్నారట వాలంటీర్లు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా తమలో ఒకరిని పోటీకి నిలబెట్టాలని నిర్ణయించారు.విజయవాడలో జరిగిన సమావేశంలో గోదావరి జిల్లాల పట్టభద్ర ఎమ్మెల్సీగా వాలంటీర్ వానపల్లి శివగణేశ్, కృష్ణ–గుంటూరు నుంచి వాలంటీర్ లంక గోవింద రోజులు పోటీకి దిగనున్నారు. గత ప్రభుత్వంలో సేవలు అందించిన వాలంటీర్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పక్కన పెట్టింది. అయితే పలుసార్లు విజ్ఞప్తి చేసినా..నిరసన తెలిపినా వారిని విధుల్లోకి తీసుకోలేదు. దీంతో ఎమ్మెల్సీగా పోటీ చేసి తమ సత్తా చాటాలని వాలంటీర్లు భావిస్తున్నారు.గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి వాలంటీర్లే కారణమనే అభిప్రాయం ఉంది. క్యాడర్, లీడర్లను పట్టించుకోకుండా వాలంటీర్లకు పెద్దరికం ఇవ్వడం వల్లే కార్యకర్తలు అసంతృప్తికి లోనయ్యారన్నది కాదనలేని వాస్తవం. వైసీపీ ఓడిపోవడానికి ప్రధాన కారణాల్లో ఇదీ ఒకటనేది పొలిటిక్స్ ఎక్స్పర్ట్స్ మాట. అయితే వాలంటీర్లు మాత్రం ఐదేళ్లు ప్రజలకు సేవలందించి మంచి పేరు తెచ్చుకున్నామని, కూటమి ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రచారం చేస్తున్నారు.కూటమి గెలిస్తే వాలంటీర్ల వేతనాలను రూ.10 వేలు చేస్తామని చెప్పారని, విద్యార్హతకు తగినట్లు ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చాక మాట మార్చి వాలంటీర్లు విధుల్లోనే లేరని తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను మోసగించిన ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికలను అస్త్రంగా వాడుకుని నిరసన తెలియజేస్తామంటున్నారు.ఒక్కో ఎమ్మెల్సీ స్థానంలో దాదాపు 3 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఒక్కోచోట దాదాపు లక్షన్నర ఓటర్లను చేర్పించారు. ఈ పరిస్థితుల్లో కూటమి పార్టీల అభ్యర్థుల విజయంపై నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే అనూహ్యంగా వాలంటీర్లు రంగంలోకి దిగడం, వారికి ఓటర్లతో నేరుగా సంబంధాలు ఉండటంతో ఎంతటి ప్రభావం చూపుతారనే చర్చ జరుగుతోంది. వాలంటీర్లు విజయం సాధించే అవకాశాలు లేకపోయినా వారికి దక్కే ఓట్లు ప్రభుత్వ వ్యతిరేకతను తెలియజేసే చాన్స్ ఉందంటున్నారు. దీంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ పోరు ఉత్కంఠ రేపుతోంది.

# కొత్తగా 7500 ఆదర్శ పాఠశాలలు



విజయవాడ, ఫిబ్రవరి 5, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో కీలక సంస్కరణలు చేపట్టేందుకు సిద్ధమైంది. వచ్చే విద్యా సంవత్సరం(2025–26) నుంచి 7500 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఇందుకోసం గత వైసీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.117ను రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తుంది.త్వరలో కొత్త విద్యా విధానంపై ఉత్తర్వులు జారీ చేయనున్నారు. కొత్త విధానంలో 1 నుంచి 5 తరగతులు ఉండే పాఠశాలల్లో క్లాస్ కు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించనున్నారు. 60 మంది విద్యార్థులు ఉండాలనే నిబంధనను సడలించి, 50 మంది విద్యార్థులు ఉన్నా ఆదర్శ పాఠశాలలుగా గుర్తించాలని ప్రభుత్వం యోచిస్తుంది.వైసీపీ ప్రభుత్వంలో ప్రాథమిక పాఠశాలల నుంచి 3, 4, 5 తరగతులను ప్రాథమికోన్నత, హైస్కూళ్లకు మార్చారు. ఈ తరగతులను తిరిగి వెనక్కి తీసుకొచ్చి ప్రాథమిక బడుల్లో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. పాఠశాలల దూరం ఎక్కువగా ఉంటే బేసిక్ ప్రైమరీ స్కూళ్లను కొనసాగించనున్నారు. ఇక్కడ 1 నుంచి 5 తరగతులు నిర్వహిస్తారు.విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను కేటాయిస్తారు. జీవో 117ని రద్దు చేసిన తర్వాత తీసుకురాబోయే సంస్కరణలపై ప్రాథమికంగా క్షేత్రస్థాయిలో ప్రతిపాదనలను సిద్ధం చేశారు. పురపాలికల్లో వార్డును యూనిట్గా తీసుకుని ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేస్తారు.ప్రైవేట్ స్కూళ్ల మోజులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది. దీంతో పాటు గత ప్రభుత్వం హయాంలో 3, 4, 5 తరగతులను హైస్కూళ్లకు తరలించడంతో సింగిల్ టీచర్ స్కూళ్ల సంఖ్య పెరిగింది. రాష్ట్రంలో 12,500 పైగా సింగిల్ టీచర్ స్కూళ్లు ఉన్నాయి.1, 2 క్లాసులు, 1–5 తరగతులను ఒక్క టీచర్ మాత్రమే నిర్వహిస్తున్నారు. కొత్త విధానంలో ఎల్కేజీ, యూకేజీ వంటి ప్రీ స్కూల్ విద్యను అందించే అంగన్వాడీలను శాటిలైట్ ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చనున్నారు. ప్రీస్కూల్తో పాటు 1, 2 తరగతులు బోధించే స్కూళ్లను ఫౌండేషన్ పాఠశాలలుగా మార్చనున్నారు.ప్రీస్కూల్, 1 నుంచి 5 తరగతి వరకు బోధన చేసే పాఠశాలలను బేసిక్ ప్రాథమిక పాఠశాలలు పరిగణిస్తారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా కొనసాగిస్తారు. ప్రీ స్కూల్, 1 నుంచి 5 ఐదో తరగతి వరకు బోధన చేసేలా గ్రామ పంచాయతీ, వార్డు, డివిజన్ లో ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయనున్నారు.కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల చట్టం రూపొందిస్తుంది. ఇప్పటికే ముసాయిదా చట్టాన్ని విద్యాశాఖ తయారు చేసింది. దీనిని బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. త్వరలోనే ముసాయిదాను పబ్లిక్ డోమైన్ లో పెట్టి సలహాలు, సూచనలు స్వీకరించనున్నారు.ఫిబ్రవరి 10లోపు ప్రాథమిక సీనియారిటీ జాబితా విడుదల చేయనున్నారు. బదిలీల చట్టం డ్రాఫ్ట్ లో... రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారు బదిలీలకు అర్హులు. ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ అవ్వాలి. సీనియారిటీని లెక్కింపులో అకడమిక్ సంవత్సరాలను ప్రామాణికంగా తీసుకోనే అవకాశం వంటి కీలక అంశాలు ఉన్నాయి.

# మున్సిపాల్టీల్లో పట్టించుకోని కేడర్

తిరుపతి, ఫిబ్రవరి 5,వైసీపీ అధినేత వైఎస్ జగన్ మాటలను నేతలు విశ్వసించడం లేదన్నది స్పష్టంగా అర్థమవుతుంది. ఎందుకంటే రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు జగన్ మాటలను అసలు లీడర్లు లెక్క చేయడం లేదని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో జరిగిన డిప్యూటీ మేయర్లు, వైస్ ఛైర్మన్ల ఎన్నికల తీరు చూస్తే అర్థం కావడం లేదూ.. ఎందుకంటే జగన్ పార్టీ నేతలను పూర్తిగా వదిలేసినట్లే కనపడుతుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి. నిన్న జరిగిన ఏ ఎన్నికలోనూ వైసీపీ తన పట్టును నిలుపుకోలేకపోయింది. దీనికి కారణం ఎవరు? కార్పొరేటర్లు, వార్డు సభ్యులు పార్టీని వదిలి వెళ్లిపోతున్నా స్థానిక నాయకత్వం కూడా పట్టించుకోవడం లేదన్న విమర్శలు క్యాడర్ నుంచి వినిపిస్తున్నాయి. తిరుపతి కార్పొరేషన్ మినహా అన్నిచోట్ల వైసీపీ నేతలు చేతులు ఎత్తేశారు. నిబంధనలివే జిల్లాల నేతలతో సమావేశాలు... ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు అన్ని జిల్లాల నేతలో తాడేపల్లి కార్యాలయంలో సమావేశమయ్యారు. ముఖ్యంగా స్థానిక సంస్థల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తమ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు చేజారిపోకుండా ఉండేందుకు ఈ సమావేశాలను జగన్ ఏర్పాటు చేశారు. కడప జిల్లా పరిషత్ దగ్గర నుంచి నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశాలకు మున్సిపల్ ఛైర్మన్ల నుంచి ప్రజాప్రతినిధులందరూ హాజరయ్యారు. జిల్లాల్లో ముఖ్య నేతలు కూడా ఈ సమావేశానికి వచ్చి జగన్ ముందు జీ హుజూర్ అన్నారు.. అయితే జగన్ చెప్పిన మాటలు ఏంటంటే.. మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని, ఇప్పుడు పార్టీకి అండగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అంటే పార్టీలో కొనసాగాలని, ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దంటూ పరోక్షంగా నేతలకు చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుందని, నాలుగేళ్ల తర్వాత కానీ, 2027లో జమిలీ ఎన్నికలు జరిగినా గెలుప తమదేనని పదే పదే చెబుతున్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో మరోసారి మన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, అసంతృప్తి అధికార పార్టీపై పెరిగిందని, అందుకే ఎవరూ పార్టీని వీడివెళ్లవద్దంటూ జగన్ పదే పదే చెప్పుకుంటూ నేతలకు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు కానీ వైఎస్ జగన్ జిల్లా నేతల సమావేశంలో చేసిన హితబోధ వారి చెవికి ఎక్కినట్లు కనిపించలేదు. నేతలు పూర్తిగా చేతులెత్తేసినట్లే కనిపిస్తుంది. అధికార పార్టీ నుంచి సహజంగా ప్రలోభాలు వస్తాయి. కానీ అదే రీతిలో స్థానిక నేతలు కార్పొరేటర్లను కానీ, వార్డు సభ్యులకు గానీ ఆర్థికంగా ఏదో రకమైన హామీ ఇవ్వగలిగితే అన్ని స్థానాలను ఇలా కోల్పోయే వాళ్లం కామని క్యాడర్ అంటుంది. గత ఐదేళ్లలో ఆర్థికంగా సంపాదించుకున్న వారు కూడా ఇప్పుడు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఖర్చు చేయడానికి ముందుకు రాకపోవడంతోనే అన్నిచోట్ల జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు ఓడిపోయారంటున్నారు. అంటే జగన్ చెప్పిన మాటలు నేతలు చెవికెక్కలేదనడానికి ఈ ఎన్నికల ఫలితాలు ఉదాహరణలుగా కనిపించడం లేదా? వైసీపీ క్యాడర్ నుంచి సోషల్ మీడియాలో ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

# వ్యూహాత్మక తప్పిదాలు... వైసీపీకి అస్త్రాలు

అనంతపురం, ఫిబ్రవరి 5, ఏపీ ప్రభుత్వం వ్యూహాత్మక తప్పిదాలకు పాల్పడుతోందా? విపక్షం వైసిపికి అస్త్రం అందిస్తోందా? ఆ పార్టీకి చేతినిండా పని చెబుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం చర్యలు పుణ్యమా అని.. వైసిపి రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఒక విధంగా చెప్పాలంటే వైసీపీకి కూటమి ప్రభుత్వం జేజేతులా అస్త్రాలు ఇస్తోంది. దీనిని సద్వినియోగం చేసుకుంటే మాత్రం వైసీపీకి ఎంతో ప్రయోజనం. ప్రజల్లో తిరిగి బలం పుంజుకునే అరుదైన అవకాశం. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.కూటమి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతోంది. ప్రారంభంలో సజావుగా పాలన నడిచినట్లు కనిపించినా.. పాలనలో లోటుపాట్లు వెలుగు చూడడం ప్రారంభించాయి. సంకీర్ణ ప్రభుత్వం అనాలోచితంగా తీసుకుంటున్న నిర్ణయాలు, చర్యలు కారణంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. తిరుమల లడ్డు కల్తీ వ్యవహారం నుంచి నేటి తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక వరకు వ్యూహాత్మక తప్పిదాలు కనిపిస్తున్నాయి. ఇవి కచ్చితంగా ప్రజల్లోకి బలంగా వెళ్తాయని.. ప్రతికూలత చూపుతాయని కూటమి నేతలు సైతం ఆందోళన చెందుతున్నారు.ముఖ్యంగా తిరుపతి వేదికగా జరిగిన పరిణామాలు కూటమి ప్రభుత్వ పాలనపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా తిరుమల లడ్డు కల్తీ వ్యవహారం ప్రారంభంలో కూటమి ప్రభుత్వం పై సానుకూలత చూపినా.. తరువాత మాత్రం కూటమిపైనే విమర్శలు వచ్చేలా చేసింది. అటు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగింది. ఆరుగురు భక్తులు చనిపోయారు. తిరుమల చరిత్రలోనే అత్యంత విషాద ఘటన ఇది. ఈ విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు వైఫల్యం చెందింది. ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చింది.

# వైసీపీ నేతలు మౌనం వీడరా ఏమిటో

విజయవాడ, ఫిబ్రవరి 5,ఏపిలో వైసిపి ఓటమి తరువాత మాజీ మంత్రి జోగి రమేష్ మౌనవ్రతం పట్టారు. మూడు సార్లు వైసీపీ నుంచి పోటీ చేసి జోగి రమేష్ ఒక్కటంటే ఒక్కసారి గెలిచి.. జగన్ కేబినెట్లో బెర్త్ దక్కించుకున్నారు. 2014లో సొంత నియోజకవర్గం మైలవరం నుంచి పోటీ చేసిన ఆయన తన రాజకీయ ప్రత్యర్థి అయిన మాజీ మంత్రి దేవినేని ఉమా చేతిలో ఓటమి పాలయ్యారు. దాంతో ఇక మైలవరంలో జోగి రమేశ్ గెలుపు అసాధ్యమని భావించిన వైసీపీ అధ్యక్షుడు జగన్.. 2019 ఎన్నికల నాటికి ఆయన్ని పెడనకు షిఫ్ట్ చేశారు. 2009లో జోగి రమేశ్ కాంగ్రెస్ తరపున అదే పెడన నుంచి మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లోనూ విజయం సాధించి మంత్రి పదవి దక్కించుకోగలిగారుఇక 2024 ఎన్నికల్లో అటు మొదటి సారి వైసీపీ నుంచి పోటీ చేసిన మైలవరం, రెండో సారి పోటీ చేసిన పెడన కాకుండా జగన్ ఆయన్ని పెనమలూరుకు షిఫ్ట్ చేశారు. అక్కడ ఓడిపోయిన జోగి రాజకీయ భవితవ్యం ఏంటనేది ఆయనకే అర్థం కాకుండా తయారైందంట. జగన్ ఆయనకు మూడు సార్లు మూడు చోట్ల నుంచి టికెట్ ఇచ్చినా ఒక్కసారే గెలిచిన ఆయన ఇప్పుడు పొలిటికల్గా క్రాస్రోడ్స్లో నిలబడ్డారు. ఓటమి తర్వాత వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాలతో జోగి అటు వైసీపీలో కొనసాగే పరిస్థితి లేక.. ఇటు కూటమి పార్టీల వైపు చూడలేక దిక్కులు చూడాల్సి వస్తుందంట.ఏపిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జోగి రమేష్ తమ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రదర్శించిన దూకుడుకి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు, అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో జోగి కుటుంబంపై ఆరోపణలు రావడం, జోగి రమేష్ కుమారుడు రాజీవ్ని అరెస్టు చేయడం జోగి రాజకీయ భవిష్యత్తున ఒక్క కుదుపు కుదిపింది. ఒక వైపు కుమారుడి అరెస్టు., మరో వైపు జోగి రమేష్ ను విచారణ పేరుతో స్టేషన్ల రోజుల చుట్టూ తిప్పడం లాంటి పరిమాణాలు ఆయన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయంట.జోగి రమేష్ పొలిటికల్గా సర్వైవ్ కాలేక ఇటు పార్టీలో యాక్టివ్ అవ్వలేక సతమతం అవుతుండటంతో .. ఆయన భవిష్యత్తులో అయినా రాజకీయంగా యాక్టివ్ అవ్వడం కష్టమే అన్న చర్చ వైసీపీ వర్గాల్లోనే పెద్ద ఎత్తున నడుస్తోందంట. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు సమయం సందర్భం లేకుండా అటు టీడీపీ, జానసేన పార్టీలను ,లోకేష్, పవన్ కళ్యాణ్లను టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు గుప్పించారు జోగి రమేశ్. అంతేనా తన అనుచరగణంతో వెళ్లి ఏకంగా తాడేపల్లిలోని చంద్రబాబునాయుడు నివాసంపై దాడికి ప్రయత్నించారు. ఇక కోర్టు స్వాధీనంలో ఉన్న అగ్రిగోల్డ్ భూములను అక్రమంగా తన కొడుకు పేరట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.అప్పటి అరాచకాలకు సంబంధించి జోగి ఫ్యామిలీ విచారణలకు ఎదుర్కొంటూ కేసుల చట్రంలో ఇరుక్కుంది. ఏపిలో వైసిపి ఓటమి తరువాత రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసీపీ అధ్యక్షుడు జగన్ కంటే జోగి రమేష్ పొలిటికల్గా మొదట టార్గెట్ అయ్యారు. అధికారంలో ఉన్నప్పుడు వైసీపీని పల్లెత్తు మాట అన్నా కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన జోగి రమేశ్ ఇప్పుడు కేసుల భయంతో అనూహ్యంగా సైలెంట్ అవ్వడంతో భవిష్యత్తులో అయినా జోగి రమేష్ అజ్ఞాతాన్ని వీడతారా లేదా అనే చర్చ పెద్ద ఎత్తున నడుస్తోంది.రెండు నియోకవర్గాలు మారి ఇప్పుడు సొంత నియోజకవర్గం అయిన మైలవరం వైసీపీ ఇన్చార్జ్ బాధ్యతలు కట్టబెట్టినా కూడా జోగి సైలెంట్ గానే ఉంటున్నారు. ఒక దశలో పార్టీ మారతారని ప్రచారం జరిగినా ఆయన ఖండించలేదు. అసలు మైలవరం సెగ్మెంట్లో బయట కనిపించడమే మానేశారు. జరిగింది ఏదో జరిగింది కేసులు అందరిపై నమోదు చేశారు. అలా అని సైలెంట్ గా ఉంటే ఎలా అనే చర్చ వైసీపీలో నడుస్తుంది. కేసులు పెట్టిన తరువాత బయట అడుగు పెడితే మరిన్ని ఇబ్బందులు తెచ్చి పెట్టుకోవడం ఎందుకనే భావనలో ఉన్నారట జోగి. పార్టి తరపున మీడియా సమావేశం పెట్టమని అడిగినా నిరాకరిస్తున్నారంట.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల,తిరుమల శ్రీవారిని మెగాస్టార్ చిరంజీవి నటించిన విశ్వంభరా డైరెక్టర్ వశిష్ట, భారత మహిళా క్రికెటర్ స్మృతి మందాన దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం నైవేద్య విరామ సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.. అనంతరం రంగనాయకుల మండపంలో ఆయనకు టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేయక పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.. విశ్వంభర షూటింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయని త్వరలో ప్రేక్షకుల ముందుకి మూవీ వస్తుందని దర్శకుడు వశిష్ట ఆలయం వెలుపల తెలిపారు

# హెటిరో క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి అనిత

విశాఖపట్నం,విశాఖపట్నం కేర్ హస్పటల్ లో చికిత్స పొందుతున్న హెటిరో ప్రమాద క్షతగాత్రులను హోం మంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. క్షతగాత్రుల యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు.మంత్రి మాట్లాడుతూ హెటిరో పరిశ్రమలో సోడియం హైపో క్లోరైడ్ గ్యాస్ లీకైన ఘటనలో 12 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం హుటాహుటిన విశాఖలోని కేర్ ఆసుపత్రికి తరలించారు. వీరి ఆరోగ్యం నిలకడగా ఉంది. బాధితులకు భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా చికిత్స అందించాలని సూచించాను. పరిశ్రమలలో భద్రత, పొల్యూషన్ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. భద్రత విషయంలో హెటిరో పరిశ్రమలో సమావేశం నిర్వహించాల్సి ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండడం వలన సమావేశం నిర్వహించలేకపోయాము. త్వరలో పరిశ్రమలో సమావేశం నిర్వహిస్తామనపి అన్నారు.పరిశ్రమల్లో భద్రత పై హై లెవల్ కమిటీ ఏర్పాటు చేస్తాం. ప్రమాదం జరిగిన తరువాత సహాయక చర్యలు వెంటనే చేపట్టే విధంగా పరిశ్రమలు సిద్ధంగా ఉండాలి. కె జి హెచ్ ఘటన లో రౌడీ షీటర్ ను అరెస్టు చేసాం. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం. కె జి హెచ్ ను త్వరలో సందర్శించి భద్రత పై సమీక్షిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో మరింత నిఘా పెంచేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అదేశించాము. రౌడీ షీటర్ లు కదలికలపై దృష్టి పెట్టాము. గంజాయి పై ఉక్కు పదం మోపుతున్నాము. డ్రోన్స్ ద్వారా గంజాయి నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నాము. గంజాయి తీసుకున్న, సరఫరా చేస్తున్న కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# మంత్రి ఆనం ను కలిసిన జిల్లా కలెక్టర్ ఆనంద్

నెల్లూరు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ని అయన నెల్లూరు నివాసంలో జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను మంత్రికి కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా చేరువయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళడానికి కృషి చెయ్యా లని కోరారు. జిల్లాలో పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలు,పెండింగ్ పనులు ,అమలవుతున్న పథకాలు , సోమశిల ప్రాజెక్టు సంబధిత పనులు, ఆత్మకూరు నియోజక వర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలు చర్చించారు.ప్రధానంగా విద్యా రంగంలో రానున్న నూతన విధానాలపై చర్చించారు. ? ఈ సందర్భంగా మంత్రి నివాసం వద్ద సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి జిల్లా కలెక్టర్ ని శాలువాతో సన్మానించారు....

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

శ్రీశైలం లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగాప్రతిబుధవారం,సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా సర్కారి సేవగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి.



అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్

## సిఐటియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన




విభారే న్యూస్ ఆదోని :కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ గ్రౌండ్ నుంచి భీమా సర్కిల్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు సిఐటి యు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు మీరు మాట్లాడుతూ కార్మికులు గతంలో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి, లేబర్ కోడ్స్ ను అమలు చేసే దానికోసం 2019 లో వేతనాలు కోడ్, 2020లో పారిశ్రామిక సంబంధాలు కోడ్ , సామాజిక భద్రత కోడ్ , వృత్తి భద్రత ఆరోగ్యం మరియు నేచర్ అఫ్ వర్క్ కోడ్ తీసుకొచ్చింది. కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించిన కార్మిక హక్కుల్ని కాలు రాసే దానికోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ ని అమలు చేయాలని ,కార్పొరేట్ సంస్థలకి ఊడిగం చేయటం కోసం ఈ లేబర్ కోడ్స్ ని అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం కార్మికుల హక్కులను కాల రాయడం తప్ప మరొకటి కాదని సిఐటియు తీవ్రంగా అభ్యంతర వ్యక్తం చేస్తుంది. స్వాతంత్రం పూర్వం నుంచి పోరాడి సాధించుకున్న కార్మికుల కనీస హక్కులను కాలరాస్తూ కార్మికుల్ని కట్టు బానిసలుగా కార్పొరేట్లకు అందలం ఎక్కించేందుకు కార్మికులను పని దోపిడీ కీ మరింత తీవ్రతరం చేసేందుకు ఈ లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని ఈ ప్రమాదాన్ని కార్మికులు నిరసనల ద్వారా తెలియజేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కొత్త యూనియన్ల రిజిస్ట్రేషన్ లను 45 రోజుల్లో పూర్తి చేయాలన్న నిబంధనలను నిలుపుదల చేయటం సామ్సంగ్ కార్మికులు తమిళనాడులో భారీ పోరాటం చేసి విజయం సాధించారు. కార్మికులను ఈ కోడ్స్ ని అడ్డుపెట్టుకొని హైయర్ ఁడ ఫైర్ పద్ధతులో ఇష్టం వచ్చినట్లు తొలగించడం ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్తో నోటీసు ఇవ్వకుండా బెనిఫిట్స్ ఇవ్వకుండా తొలగించడం , వందమంది పైన కార్మికుల పనిచేస్తున్న కంపెనీల లే ఆఫ్ లాక్ అవుట్ ప్రకటించాలన్న మూసివేయాల న్న ప్రభుత్వ అనుమతి అనుమతి లేకుండా 300 పైగా ఉంటేనే తప్ప ప్రభుత్వం లేదని నిబంధన 90 శాతం మంది కార్మికుల బ్రతుకులు చీకటమయంలోకి నెట్టే పరిస్థితి బిజెపి ప్రభుత్వం ఈ కోర్సులో పొందుపరచడం మరో దుర్మార్గమైన చర్య , లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల ప్రాణాలకే భద్రత కల్పించాలని ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వీరన్న, ఏ ఐ టి యు సి అధ్యక్షులు కార్యదర్శులు భీమేష వెంకన్న. సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్నా పి ఎస్ గోపాలు . ఏఐటీయూసీ నాయకులు షేక్షావలి, రాజు. సిఐటియు నాయకులు లక్ష్మన్న,అజం ఖాన్. చాంద్ బాషా. నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను రాయించుకున్న నేరంపై చర్య బద్వేలు వైకాపా నేతపై పోలీసు కేసు

బద్వేలు , కడప జిల్లా సమీక్ష సమావేశంలో జరిగిన చర్చతో యుద్ధప్రాతిపదికన చర్యలు మొదలయ్యాయి. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం పరుగులు తీసి ఏకంగా పాఠశాలనే రాయించుకున్న వైకాపా నేతపై పోలీసు కేసు నమోదు చేయడంతో పాటు పట్టా మార్పిడికి చర్యలు తీసుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి వరకు రెవెన్యూ, పోలీసు అధికారులు పని చేసి కలెక్టర్ ఆదేశాలను పూర్తి చేశారు. బి.కోడూరు మండలం గోవిందాయపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉన్న సర్వే నంబరు 755లో 4.27 ఎకరాల భూమిపై వైకాపా కీలక నేత వెంకట సుబ్బారెడ్డి కన్ను పడింది. వైకాపా ప్రభుత్వం చివరి రోజుల్లో రెవెన్యూ అధికారులతో కూడబలుక్కుని తన భార్య కొండా వెంకటసుబ్బమ్మ పేరిట పాఠశాలను పట్టా చేయించుకున్నారు. ఇంతటితో వదిలిపెట్టకుండా భూమిని తాకట్టు పెట్టి రూ.8 లక్షలు డీసీసీబీలో రుణం సైతం తీసుకున్నారు. ఈ వ్యవహారం వెలుగులోకి రాగా, బాధ్యుడైన ఉప తహసీల్దార్ విద్యాసాగర్, వీఆర్వో గురవయ్య, సర్వేయర్ ప్రవీణ్‌కుమార్‌లను సస్పెండ్ చేశారు. ఈ వ్యవహారం డీఆర్సీలో మంగళవారం చర్చకు వచ్చింది. ఏకంగా పాఠశాలను సైతం వైకాపా నేత పట్టా చేసుకోవడంపై కలెక్టర్ శ్రీధర్‌కు తీవ్ర ఆగ్రహం కలిగించింది. వ్యవహారంపై సమావేశంలోనే బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్‌తో కలెక్టర్ చర్చించారు. ఆ తర్వాత వెంటనే చర్యలు చేపట్టి ఇన్‌ఛార్జి తహసీల్దార్ ఎం.మధునాయక్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయించారు. అక్రమానికి పాల్పడిన వైకాపా నేత దంపతులపై పోలీసులు కేసు నమోదు చేశారు. అరెస్టు చేయడానికి పోలీసులు రంగంలోకి దిగారు. ఆ వెంటనే వెంకట సుబ్బమ్మ పేరిట ఉన్న పట్టాను పాఠశాల పేరిట మార్పిడికి ప్రతిపాదనలు జేసీకి ఆర్డీవో పంపారు. డీసీసీబీ రుణాన్ని సైతం రికవరీ చేయడంతో రుణాన్ని మంజూరు చేసిన అధికారులపై చర్యలకు రంగం సిద్ధమవుతోంది. ఈ ప్రక్రియ కోసం రెవెన్యూ యంత్రాంగం మంగళవారం అర్ధరాత్రి వరకు చేశారు వైసిపి హయాంలో ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని బి కోడూరు మండలానికి చెందిన ఇద్దరు వైసిపి నాయకులు తమ పేరుతో రాయించుకున్నారు అక్కడ ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల ఉంది

# జిల్లాలో రోజూ లక్ష మందికి ఉపాధి పనులు కల్పించాలి

**ప్రతి గ్రామ పంచాయతీ లో పనులు కల్పించాలి..**
**కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలి**
**సగటు వేతనం రూ.290 కి పైగా ఉండాలి**
**మినీ గోకులంల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, ఫిబ్రవరి 5 ) ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి రోజు లక్ష మందికి ఉపాధి పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపిడి, ఎంపిడిఓ, ఏపీఓలను ఆదేశించారు.. బుధవారం ఉదయం ఉపాధి హామీ పనుల పురోగతి అంశం పై అని ఏపిడీలు, ఎంపిడిఓలు , ఏపిఓ లతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పనుల కల్పనలో వెనుకబడిన ఏపిడీలు, ఎంపిడిఓలు , ఏపిఓ లతో మాట్లాడారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన వారందరికీ పనులు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 63 శాతం పనులు కల్పించామని, ఇది చాలదని, నిర్దేశించిన లక్ష్యాల కంటే ఎక్కువగా పనులు కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.. ప్రతిరోజు లక్ష మందికి ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ లో తప్పనిసరిగా పనులు కల్పించాలన్నారు. కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని, సగటు వేతనం రూ.290 కి పైగా వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ సభలు నిర్వహించి, కూలీలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు ఫోటోలు కూడా గ్రూప్ లో పోస్ట్ చేయాలన్నారు.. కొంతమంది మాత్రమే ఫోటోలు పోస్ట్ చేస్తున్నారని, ఫోటోలు పోస్ట్ చేయని వారి వివరాలను అందచేయాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు. జిల్లా యావరేజ్ 63 శాతం ఉంటే పెద్దకడబూరు, దేవనకొండ, మంత్రాలయం, కల్లూరు, కోడుమూరు, పత్తికొండ, నందవరం, కౌతాళం, కృష్ణగిరి మండలాలు జిల్లా యావరేజ్ కంటే తక్కువ ఉన్నాయన్నారు.. ఆ మండలాల ఎంపిడిఓ లు, ఏపిడి లతో మాట్లాడుతూ ఉపాధి పనులు కల్పించడంలో పురోగతి కనపర్చాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ, ఏపీఓ లను ఆదేశించారు.. దేవనకొండ మండలంలో వలసలు ఎక్కువగా జరుగుతున్నప్పటికీ కూడా ఏ మాత్రం గ్రామసభలు నిర్వహించినట్లు కన్పించడం లేదని కలెక్టర్ ఎంపిడిఓ పని తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి గ్రామపంచాయతీ లోనూ కచ్చితంగా ఉపాధి పనులు కల్పించాలని, ఏదైనా పంచాయతీలో పనులు కల్పించినట్లయితే, సంబంధిత ఏపిడి, ఎంపిడిఓ, ఏపీఓ లపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గ్రామ పంచాయతీల్లో పనులు కల్పించని వారి వివరాలను సమర్పించాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. పనులు కల్పించకపోవడం వల్ల వలసలు వెళుతున్నారని వార్తలు రాకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. పనిదినాలు కల్పించడంలో ఇప్పటివరకు సి. బెళగల్, గూడూరు మండలాలు ముందున్నాయని కలెక్టర్ తెలిపారు.. వెల్దుర్తి, ఓర్వకల్లు, ఆదోని, కృష్ణగిరి, నందవరం, కోసిగి, ఎమ్మిగనూరు, పెద్దకడబూరు మండలాలు ఇంకా ఎక్కువ పని దినాలు కల్పించాల్సి ఉందని, ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుని పనిదినాలను పెంచాలని కలెక్టర్ ఆయా మండలాలు ఎంపిడిఓలు, ఏపీఓ లను ఆదేశించారు.. ప్రతి కుటుంబానికి 100 రోజుల పని దినాలను కల్పించాలని, 90 మ్యాన్ డేస్, 85 మ్యాన్ డేస్ అయిన కుటుంబాల పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. మినీ గోకులంల నిర్మాణాలకు సంబంధించి ఆదోని, కర్నూలు లో వెనకబడి ఉన్నారని, ఫిబ్రవరి చివరి నాటికి మినీ గోకులంల నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్ లో డ్వామా పిడి వెంకటరమణయ్య, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను పొందాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఫిబ్రవరి, 05 ): యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను పొందాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సూచించారు. బుధవారం బి.తాండ్రపాడులో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ భవనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు విద్యతో పాటు వివిధ అంశాల్లో నైపుణ్యాలు ఎంతో అవసరం అన్నారు.. పట్టణ ప్రాంతాల్లోని యువతీ, యువకులతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతీ, యువకులకు అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు....గ్రామీణ యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి కెనరా బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా వివిధ అంశాల్లో నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు..చాలా మంచి సౌకర్యాలతో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంస్థ నిర్వహిస్తున్న కోర్సుల్లో చేరి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉపాధి పొందాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి, డిగ్రీ పూర్తిచేసిన 18-45సం.ల యువతీ, యువకులకు పలు కోర్సుల్లో శిక్షణ కార్యక్రమాలు నడుస్తున్నాయన్నారు..పురుషులకు టూ వీలర్ మోటారు సైకిల్ సర్వీసింగ్/రిపేరు, సెల్ ఫోన్ సర్వీసింగ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఎలక్ట్రికల్ హె?మ్ వైరింగ్ తదితర కోర్సుల్లో, మహిళలకు టైలరింగ్, డ్రెస్ డిజైనింగ్, బ్యూటీషియన్ తదితర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.. శిక్షణతో పాటు ఉచిత భోజన,వసతి సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. ఈ కోర్సుల్లో చేరి, ప్రస్తుతం ఉన్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఎప్పటికప్పుడు తమ పరిజ్ఞానాన్ని అప్డేట్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. నైపుణ్యానికి తోడుగా ఆర్థికంగా చేయూత ఇవ్వడానికి డిఆర్డిఎ, మెప్మా, బ్యాంకింగ్ రంగాల్లో చాలా పథకాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకుని, యువత తమ జీవితాల్లో పురోభివృద్ధి సాధించి, తమ కుటుంబాలకు తోడుగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా చాలా సంవత్సరాల నుండి యువతీ, యువకులకు నైపుణ్య పరంగా శిక్షణను ఇచ్చి, వారికి ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతోందని, ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనరల్ మేనేజర్ ఐ.పాండురంగ మితన్ తాయ మాట్లాడుతూ గ్రామీణ యువతీ, యువకుల్లో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం కోసం ఈ శిక్షణ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1982వ సంవత్సరం నుండి ఈ సంస్థ ద్వారా యువతీ, యువకులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతోందని, నూతనంగా నిర్మించిన ఈ భవనం ద్వారా మరిన్ని నైపుణ్య అభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. అంతకుముందు భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శిక్షణ సంస్థలోని వర్క్ షాప్స్, జెంట్స్ డార్మెటరీ, లేడీస్ డార్మెటరీ, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్స్ ను ప్రారంభించి, పరిశీలించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు యూనిఫామ్, సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుశాంత్ కుమార్, శిక్షణ సంస్థ డైరెక్టర్ పుష్ప కుమార్, ఎల్డిఎం రామచంద్ర రావు, డిఆర్డిఏ ఇంఛార్జి పిడి నాగశివలీల, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**